# శ్రీ కొత్తూరు సుబ్బరాయుని సన్నిధిలో
# సినీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు..!
## -ఆలయ ఈవో యం. రామక్రిష్ణ.



**ఆంధ్ర ప్రగతి ఎస్.కొత్తూరు నవంబర్ 09:**
ప్రముఖ శైవక్షేత్రం నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో ప్రముఖ సినీ దర్శకుడు సురేందర్ రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరు తెలుగులో అతనొక్కడే, అశోక్, అతిధి, కిక్, ఊసరవెల్లి, రేసుగుర్రం, ధ్రువ, సైరా వంటి చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో యం.రామక్రిష్ణ, ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, నారాయణ స్వామి ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపం నందు సినీ దర్శకుడు సురేందర్ రెడ్డి కి స్వామివారి కంకణ ధారణ, పూలమాలలు, శాలువలు, శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి, ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.